W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

3-8-2025



## వరదలు ఎదుర్కోవడానికి యంత్రాంగం సిద్ధం

ఎంతటి వరదలు వచ్చినా ఎటువంటి విపత్తులు, ఆస్థి, ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన గోదావరి వరదలు -2025 సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.



03





08

# కొత్త..కళ

## రూ.10 కోట్లతో బిటుమిన్ రహదారి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

### వి.కె.డి.వి.ఎస్ కాలేజీ నుంచి రింగ్ రోడ్ వరకు రహదారి పునరుద్ధరణ

### రెండు వైపులా 8.75 మీటర్ల వెడల్పుతో విస్తరణ

### సెంట్రల్ లైటింగ్, డ్రైనేజ్, డివైడర్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడి

అశ్వారావుపేట, మహా

నేటి అభివృద్ధి వెనుక నిన్నటి బాధల కథలు దాగుంటాయి. అశ్వారావుపేటలోని ఖమ్మం-దేవరపల్లి హైవే ఏడాదిగా గుంతలతో ప్రయాణాన్ని కష్టతరంగా మారుస్తూ వచ్చింది. ఎట్టకేలకు ఆ దారికి విముక్తి దొరకనున్నట్లు కనిపిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవతో రూ.10 కోట్ల నిధులు మంజూరవగా, వి.కె.డి.వి.ఎస్ కాలేజీ నుంచి రింగ్ రోడ్ వరకు బిటుమిన్ రహదారి పునర్నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. రెండు వైపులా 8.75 మీటర్ల వెడల్పుతో ఆధునిక రహదారి విస్తరణతో పాటు, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజ్ వ్యవస్థ, డివైడర్ ఏర్పాట్లు చేపడతామని తెలిపారు.

### పూర్తయ్యేందుకు ఎంతకాలం?

పనులు ప్రారంభమయ్యాయి అన్న వార్త స్థానికుల్లో ఆనందం నింపుతున్నా అవి ఎప్పుడు పూర్తవుతాయన్నది మాత్రం వారి ప్రధాన సందేహం. గతంలోనూ ఎన్నో పనులు శంకుస్థాపన దశలోనే నిలిచిపోయాయి. మళ్లీ అదే పరిస్థితి తలెత్తకూడదన్న ఆందోళన కొందరిలో కనిపిస్తోంది.

### ఈసారి అయినా పని పూర్తవుతుందా?

ఏడాది క్రితమే ఈ రహదారికి శంకుస్థాపన జరిగినప్పటికీ, పని పూర్తికాలేదు. తాజాగా మళ్లీ పూజలు చేసి పనులు మొదలుపెట్టారు. ప్రజలు ఈసారి అయినా పూర్తవుతుందేమోనన్న ఆశతో ఉన్నారు. గుంతలు, దుమ్ము, నీటి నిల్వలు వల్ల ఎన్ని ఇబ్బందులు పడుతున్నామో మాటల్లో చెప్పలేము. ఇకనైనా ఈ రహదారి త్వరగా పూర్తవ్వాలని, అలాగే ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న మిగిలిన రహదారులూ త్వరగా పూర్తిచేసి ఊరికి దుమ్ము, గోతులు, మురుగు వాసనల నుంచి విముక్తి కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.



10

## నకిలీ కోచ్‌ల చేతిలో ఖమ్మం క్రికెట్

- సీబీఐ దృష్టిలోకి జిల్లా క్రీడా వ్యవస్థ
- నిధుల మాయం.. నిష్పత్తిలేని క్రికెట్ శిక్షణ
- అర్హతలేని కోచ్‌లు, నాశనమైన ఆశలు
- రాజకీయ ఛాయలలో క్రీడల భవిష్యత్తు
- సాఫల్యంలేని అకాడమీ, సీబీఐ ప్రశ్నలు

ఖమ్మం జిల్లాలో క్రీడా అభివృద్ధి పేరుతో నడుస్తున్న వ్యవస్థ గత ముప్పై ఏళ్లుగా ఊహించని చీకటి కోణాలను కలిగి ఉందనే విషయాన్ని తాజా సీబీఐ విచారణ వెలుగులోకి తెచ్చింది. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన అనుమానితుల విషయంలో ఒక ప్రముఖునికి సీబీఐ పిలుపు రావడం, అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు కొనసాగుతుండడం ఈ వ్యవస్థలోని లోపాలను సమగ్రంగా చూపుతున్నాయి.




09

## ఆకలి కేకలతో అలమటిస్తున్న గిరిపుత్రులు

- నాసిరకం పాలు ,గ్రుడ్లు ,కూరగాయలు సరఫరాలతో అనారోగ్యాలు
- ప్రశ్నిస్తే ఇంటికి పంపేస్తారంటున్న విద్యార్థులు
- ప్రతిరోజు అర్ధాకలితో కన్నీటి పర్యాంతమైనా పట్టించుకునే నాధుడే లేరు
- పరిసరాలపై దృష్టి లేదు - అధికారుల పర్యవేక్షణ లేదు.
- వార్డెన్ ,సిబ్బంది తీరుపై మండిపడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మహా పత్రిక
ANN తెలుగు

## ప్రభుత్వ పాఠశాలలకు సామాగ్రి వితరణ



**సత్తుపల్లి, ఆగస్టు 2: మహా:** సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారం గ్రామంలోని మూడు ప్రాథమిక పాఠశాలలకు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో సుమారు మూడు లక్షల విలువగల స్కూల్ ఫర్నిచర్ ను వితరణగా అందజేసింది. విద్యార్థులు కూర్చోవడానికి అనువుగా కుర్చీలు, టేబుల్స్, పాఠశాల సామాగ్రి భద్రపరచుకోవడానికి బీరువాలు, అలమరాలు వితరణలో ఉన్నాయి. ఈ సామాగ్రిని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రైవేట్ విద్యకు మించిన వసతులు కల్పించడంలో సహకరిస్తున్న సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. రాజేశ్వరరావు, ఎం.వి రమణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు, భాస్కరరావు, మాధవి లత, ఉపాధ్యాయులు ఎం.శ్రీలత, లక్ష్మణరావు గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ళ అప్పారావు, నరుకుళ్ళ రవి పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు



**ఎర్రుపాలెం,మహా:** పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఎర్రుపాలెం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్, శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి ములుగుమాడు రీ సర్వే ప్రక్రియ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి



**ఖమ్మం,మహా:** ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలని ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆర్టిఐ సంబంధిత రిజిస్టర్ లను, వచ్చిన దరఖాస్తులను, పంపిన సమాధానాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై గత కొన్ని రోజులుగా నిర్లిప్తత ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు.

# పేదలు ఇందిరమ్మ ఇళ్లకు
# ఇసుక ధర పోటు

### ఉచిత ఇసుక విధానం నినాదానికే పరిమితం

### ట్రాక్టర్ ఇసుక 4,000 నుంచి 6500 అమ్ముతున్న వైనం

### తమకేం పట్టనట్టుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులు



**టేకులపల్లి - మహా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల సహకారానికి ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి ఐదు లక్షల రూపాయలు తో నిర్మించుకోవాలని ఇస్తే ఇదే అదునుగా ఇసుకసురులు ఇష్టానుసారంగా ఏ అనుమతులు లేకుండా ప్రకృతి నుంచి ఉచితంగా ఇసుకను తోడి ట్రాక్టర్ ఇసుక 4000 నుంచి 6500 రూపాయలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు మండలంలోని పోలీసు రెవెన్యూ శాఖ ఈ విషయం పైన నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు మండలంలోని పేద ప్రజలు కట్టుకుని ఇళ్లకు ఇసుక ధర చూసి ప్రజాప్రతినిధుల అండతోనే ఈ ఇసుక రవాణా చేసే ముఠా రెచ్చిపోతున్నట్లు చర్చించుకుంటున్నారు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్లకు గ్రామ పంచాయతీల ద్వారా ఇసుక కూపన్లు ఇస్తున్నప్పటికీ దానిపైన దందా సాగుతుంది ఒక కూపన్ తీసుకొని ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఒక ట్రాక్టర్ ఇసుక వేసి ఆ కూపన్ పైనే మూడు ట్రాక్టర్లు ఇసుక బయట అమ్ముకునే వ్యవహారాలు కొందరు ఇసుకసురులు చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ ఈ సమస్యకు పరిష్కారం అధికారులు చేపట్టాలి.

**ఉచిత ఇసుక విధానం నినాదానికి పరిమితం**

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఫ్రీ ఇసుక అని రెవిన్యూ శాఖ మంత్రి పదేపదే ఈ మాటనే అంటున్నప్పటికీ ఇది నినాదానికే పరిమితం అవుతుంది ఆర్భాటంగా ప్రకటిస్తున్నారు గాని రియాల్టీలో అది జరగడం లేదు పై స్థాయిలో జరిగేదొకటి పేద ప్రజలు ఇందిరమ్మ ఇళ్లకు వచ్చేసరికి 6500 ఒక ట్రాక్టర్ కు వెచ్చించి తీసుకోవాల్సిన పరిస్థితిని చెప్పే మాటకు చేసే విధానానికి సంబంధం ఉండడం లేదనే మాట ప్రజలను నుంచి వస్తుంది

**ట్రాక్టర్ ఇసుక 4000 నుంచి 6,500 వరకు అమ్ముతున్న వైనం**

పేద ప్రజల సొంతిని కల నిజం చేసుకోవాలని ఇందిరమ్మ ఇళ్లను మొదలుపెడితే మొదట పెట్టుబడులకు లేక నానా అగచాట్లు పడి మొదలు పెడుతున్నారు కానీ వారి నెత్తిమీద ఇసుక భారం పడుతుంది ట్రాక్టర్ ఇసుక 4000 నుంచి 6500 అమ్మి ఇసుకసురులు మూడు పువ్వులు ఆరు కాయలుగా తమ వ్యాపారాలు చేసుకుంటున్నారు పేదోడికి మాత్రం పెనుబారంగా మారింది.

# 6న వంటలు బంద్




**కూసుమంచి, మహా:** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధనకై రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 6 వ తేదీన వంటలు బంద్ చేసి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వంట కార్మికులు తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. ఈ మేరకు శనివారం కూసుమంచి మండల విద్యాశాఖ అధికారి రాయల వీరస్వామికి కార్మికులతో కలిసి సమ్మె నోటీసును అందజేశారు. అనంతరం ఎంఈఓ తో సమావేశమై మండలంలో వంట కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల లో వంట కార్మికురాలుపై హెచ్ఎం ఆరోపణలు చేయడంతో కార్మికురాలతో మాట్లాడి ఉపాధ్యాయుడి పై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ను డిమాండ్ చేశారు. ఈశ్వర మాదారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను ఎలాంటి కారణాలు లేకుండా తొలగించారని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులను రాజకీయ ఇతరత్రా కారణాలవల్ల తొలగిస్తున్నారని అలా తొలగించకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని అన్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంఘం మండల అధ్యక్షురాలు నెల్లూరు కోటమ్మను పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోటా రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి గుండెపంగు మల్లేష్, సంఘం మండల కార్యదర్శి మండవృష్ణకుమారి పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
3-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ann తెలుగు

# రాష్ట్ర స్థాయికి దూసుకెళ్లిన సానియా

## సింగరాయపాలెం జెడ్‌పి హైస్కూల్ విద్యార్థినికి అథ్లెటిక్స్‌లో అరుదైన అవకాశం




**కొణిజర్ల, మహా:** జిల్లా యువ అథ్లెటిక్స్ రంగానికి సింగరాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల నుండి ఓ పసిడి కిరణం వెలుగుతో వచ్చింది. అండర్-16 కేటగిరీలో షేక్ సానియా అనే 9వ తరగతి విద్యార్థిని తన ప్రతిభతో జిల్లా స్థాయిలో రెండో స్థానం సాధించి, ఇప్పుడు రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపికైందన్న విషయం స్థానికంగా సంతోషాన్ని కలిగిస్తోంది. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన అథ్లెటిక్స్ అసోసియేషన్ పోటీల్లో, సానియా 600 మీటర్ల పరుగు పోటీలో ఉత్తమ ప్రదర్శనతో రెండవ స్థానాన్ని సాధించింది. ఈ విజయంతో ఆమె ఆగస్టు 3వ తేదీన హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొందింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కనకపుడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "సానియాలో గల ప్రతిభను గుర్తించి, తర్ఫీదు అందించిన ఫిజికల్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు గారి కృషి అభినందనీయం. ఈ పోటీలకు ఆమె ఎంపిక కావడం పాఠశాల గౌరవాన్ని పెంచింది," అని అన్నారు. అంతేకాక, పాఠశాల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, స్నేహితులు, తోటి విద్యార్థులు సానియాకు అభినందనలు తెలిపారు. "పట్టు దల, శ్రమ ఉంటే గ్రామీణ బాలికలు కూడా అంతర్జాతీయ స్థాయిలో ఎదగగలవని సానియా నిరూపిస్తోంది" అని పలువురు అభిప్రాయపడ్డారు. సానియా వంటి యువ అథ్లెట్లకు సరైన మార్గదర్శకత, సరిపడిన వసతులు అందితే మరెన్నో ప్రతిభావంతుల్ని రాష్ట్రం నుండి ముందుకు తీసుకురాగలమని స్థానిక క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం వైద్యాశాల సౌకర్యం



**ఖమ్మం, మహా:** శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన (ఇన్ఫర్మేరీ రూమ్) వైద్యాశాల గదిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారితో కలసి స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ ప్రాభించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ... పాఠశాలలో నాణ్యమైన విద్యకోసం అందిస్తున్న సదుపాయాలతో పాటు పాఠశాల సమయంలో చిన్న గాయాలు, ఆకస్మిక అనారోగ్య సమస్యలు, మెడికల్ అత్యవసర పరిస్థితులలో విద్యార్థులు ప్రాథమిక వైద్య సహాయం పొందే ముఖ్యమైన సౌకర్యాన్ని స్కూల్ అవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి,. ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, యూనిట్ డాక్టర్ వేణుమాధవ్, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## వున్నం వారి వివాహ వేడుకకు హాజరైన నామ




**ఖమ్మం సిటీ, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి వున్నం వారి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన సతీమణి శ్రీమతి చిన్నమ్మ మరియు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ప్రియాంక - అనుదీప్ దంపతులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో నడవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకకు నామ సోదరులు రామారావు, సీతయ్య, కృష్ణయ్య దంపతులతో పాటు కుటుంబ సభ్యులు కమ్మ శ్రీను, మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, నామ భవ్యతేజ, సాయిరాం తదితరులు హాజరయ్యారు.

## విద్యారంగా సమస్యలు పరిష్కరించాలి

**మహా భద్రాచలం:** విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని బహుజన విద్యార్థి విద్యార్థుల భావితరాల భవిష్యత్తును అంధకారంలో నెట్టివేస్తుందని తక్షణమే విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు విడుదల చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ అఫ్ ఇండియా తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రాజశేఖర్ డిమాండ్ చేశారు.స్థానిక అంబేద్కర్ సెంటర్లో బి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని, గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సిలుముల అజయ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధానంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బహుజన సామాజిక వర్గాల పిల్లల భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు.



## వరదలు ఎదుర్కోవడానికి యంత్రాంగం సిద్ధం



**మహా భద్రాచలం:** ఎంతటి వరదలు వచ్చినా ఎటువంటి విపత్తులు, ఆస్థి, ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన గోదావరి వరదలు -2025 సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వరదలు సంభవిస్తే పోలీస్ మరియు ప్రభుత్వ అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందంతో సహాయ చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వాధికారులకు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్ , తహసీల్దార్, వివిధ శాఖల అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ బృందం పాల్గొన్నారు.

## పీఎస్ఆర్ రోడ్ అభివృద్ధికి భారీ నిధులు



**ఖమ్మం అర్బన్, మహా:** ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ వద్ద ఉన్న పీఎస్ఆర్ రోడ్డును అభివృద్ధి చేసేందుకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నామని మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. రోడ్డు విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి పైపులు, తదితర మౌలిక వసతుల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో ఫ్రెండ్ షిప్ డే జోష్..



**ఖమ్మం అర్బన్, మహా:** స్నేహ బంధం విశిష్టతను తెలియ జేస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం ముందస్తు ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు.పాఠశాల చిన్నారులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని మురిసిపోయారు. తమ మిత్రులకు మిఠాయిలు తినిపిస్తూ స్నేహ బంధాన్ని, ఆత్మీయతను చాటిచెప్పారు. పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకల్లో సంబురంగా పాల్గొన్నారు.

## ప్రజా సేవలతో పాటు ఉద్యమాల్లోనూ కమ్యూనిస్టులే ముందంజ



**ఖమ్మం సిటీ, మహా:** ప్రజలకు సేవలు అందించడంలో, అలాగే ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడంలో కమ్యూనిస్టులకే ప్రత్యేక స్థానం ఉందని సి పీ యం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐలూ నాయకుడు కొల్లి సత్యనారాయణ తెలిపారు. ఖమ్మం టూ టౌన్ కమిటీ, బి వి కె ఆధ్వర్యంలో శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నెలవారీ ఉచిత మెడికల్ క్యాంపులో వారు మాట్లాడారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతోందని, ఇది పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "నేటి సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ప్రభావంతో చిన్న వయస్సులోనే బీపీ, షుగర్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు నరేష్, పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, ప్రముఖ వైద్యులు నియాజ్, షమా ఫిర్దౌస్, రాకేష్, సి.భారవి, కొల్లి అనుదీప్, పి సుబ్బారావు, జి రాజేష్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## గాయపడిన వారికి పరామర్శలు



**బోనకల్, మహా:** బోనకల్ మండలం చిరునోముల గ్రామంలో ఇటీవల వేరువేరు ప్రమాదాల్లో గాయపడిన వారిని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా గరపాకుల రాఘవులు గారి కుమారుడు, బీఆర్ఎస్ నాయకుడు రేగళ్ల వీరయ్య, పరిశ శ్రీను కుమారుడు ప్రమాదాల్లో గాయపడిన విషయాన్ని ఆయన వ్యక్తిగతంగా విచారించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమల్ రాజు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై గ్రామ పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు కాకాని శ్రీనివాసరావు, కొనకంచి నాగరాజు, బంధం నాగేశ్వరావు, తన్నీరు పుల్లారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్వల్పంగా పెరిగిన ఆయిల్ ఫామ్ గెలల ధరలు



**అశ్వారావుపేట, ఆగస్టు 2, మహా:** రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు సంబంధించి తెలంగాణ ఆయిల్ ఫెడ్ తాజా ధరలను ప్రకటించింది. గత నెలతో పోల్చితే ఈ నెల గెలల ధరలు స్వల్పంగా పెరిగాయి. జూన్ నెలలో రూ.17,463గా ఉన్న ధర, జులై నెలలో రూ.589 పెరిగి రూ.18,052కి చేరింది. ఉత్పత్తి వ్యయాలు, రవాణా, కూలీల ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో ఈ పెంపు తక్కువగానే ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి నెల ఆయిల్ ఫెడ్ గెలల ధరను తాజా పరిస్థితుల ప్రకారం నిర్ణయిస్తుంది.

## 100 డేస్ యాక్షన్ ప్లాన్‌లో రంగోలి పోటీ



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన 100 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం తెలంగాణ మైనారిటీ గర్ల్స్ జూనియర్ కాలేజ్ స్కూల్ లో రంగోలి పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తలపెట్టిన రంగోలీలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళ, సృజనాత్మకత, సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయని మున్సిపల్ అధికారులు తెలిపారు. విద్యార్థుల ప్రతిభను పాఠశాల అధ్యాపకులు, అతిథులు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడమే కాక, వారికి సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ విద్య, కళా అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని స్పష్టమవుతోంది.



# బసవతారకంలో జర్నలిస్టులకు వైద్య సేవలు అందించండి

## నామాకు టియుడబ్ల్యూజె (ఐజెయు) వినతి

**ఖమ్మం సిటీ , మహా:** బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో జర్నలిస్టుల హెల్త్కార్డు చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు జర్నలిస్టులకు వీలైనంత మేర ఉచిత వైద్యం అందేలా చూడాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో మాజీ ఎంపి బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ ట్రస్టీ నామా నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఇటీవల కాలంలో క్యాన్సర్ సంబంధిత వ్యాధుల బారిన జర్నలిస్టు కుటుంబాలు పడుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులు భరించడం ఇబ్బందికరంగా మారిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించేలా చూడాలని జర్నలిస్టుల హెల్త్కార్డు చెల్లుబాటయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన నామ ఈ విషయమై క్యాన్సర్ ఆసుపత్రి నిర్వాహకులతో మాట్లాడి జర్నలిస్టులకు బసవతారకం ఆసుపత్రి ద్వారా వీలైనంత మేర జర్నలిస్టు కుటుంబాలకు ఉచితంగా వైద్య సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, యూనియన్ నేతలు వనం వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, వివిధ పత్రికల బ్యూరోలు, యూనియన్ నేతలు నర్వనేని వెంకట్రావు, సత్యనారాయణ, మోహినుద్దీన్, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం, నాయకులు కళ్యాణ్, ఏలూరి వేణుగోపాల్, మేడి రమేష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై వార్డ్ ఆఫీసర్ల ప్రత్యేక తనిఖీలు



**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం నగరంలోని పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచే లక్ష్యంతో ఖమ్మం మున్సిపల్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందు కోసం ప్రతి వార్డులో వార్డ్ ఆఫీసర్లు విస్తృత తనిఖీలు చేపట్టారు. వర్కర్ల హాజరు, పనితీరు, వారి డ్యూటీ ప్రాంతాలు, వాహనాల వినియోగం, క్లీనింగ్ పనుల పురోగతిపై వారు ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్కర్లు సమయానికి వస్తున్నారా? కేటాయించిన పని చేస్తున్నారా? అనే అంశాలపై స్పష్టత పొందారు. వాహనాల వినియోగాన్ని కూడా పరిశీలించిన అధికారులు, ఆటోలు, ట్రాక్టర్లు ఎక్కడెక్కడ తిరుగుతున్నాయో బాగా గమనించి, పారదర్శకంగా నిర్వహించాలని సూచనలు ఇచ్చారు. డివిజన్లలో ఖాళీ ప్రదేశాలు, ఫ్లాట్స్, అపార్ట్‌మెంట్ల చుట్టూ శుభ్రత పరిస్థితిని పరిశీలించి, మిగిలిన ప్రాంతాల్లో కూడా పూర్తిస్థాయిలో క్లీనింగ్ చేపట్టాలని ఆదేశించారు.

## గ్రామాలకు మహర్దశ

**నేలకొండపల్లి, ఆగస్టు 2 మహా :** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో గ్రామాలకు మహర్దశ పట్టిందని కోనాయిగూడెం మాజీ సర్పంచ్ తురక పాపయ్య అన్నారు. మండలం లోని కోనాయిగూడెం లో ఎస్సీ సబ్లన్ రూ.21 లక్షల నిధులు తో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల కు శనివారం మార్కింగ్ ఇచ్చారు. పంచాయతీరాజ్ ఏఈ రహదారుల ను పరిశీలించి... తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడారు... మంత్రి శ్రీనివాసరెడ్డి వలన గ్రామం లో ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, కమ్యూనిటీ హాలు, అంగన్వాడీ కేంద్రం మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారం కు సబ్‌స్టేషన్ ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్కుమార్, మాజీ సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి, పార్టీ అధ్యక్షుడు కొచ్చేర్ల శ్రీనివాసరావు, నాయకులు మేకల వెంకటేశ్వర్లు, పాకనాటి కన్నారెడ్డి, కొమ్మినేని విజయాబాబు, ఆనం వెంకటరెడ్డి, మేకల అర్జున్, చింతమళ్ల వెంకటరమణ, పి.మాధవి తదితరులు పాల్గొన్నారు.

# బాలల సదనం పిల్లలందరూ గొప్ప స్థాయికి ఎదగాలి

**ఖమ్మం,మహా:** బాలల సదనంలో ఉన్న పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని బాల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలల సదనంలో సుందరీకరించిన ప్రాంగణాన్ని, వాలీబాల్, షటిల్ కోర్టు వద్ద ఆడుకునే ప్రదేశంలో రాళ్లు లేకుండా చూడాలని, ఇంకా మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శిశుగృహలోని పసిపాపలతో కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. బాలల సదనంకు అర్హులు ఎవరైనా పిల్లల దత్తత కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పిల్లలను దత్తత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. శిశు గృహలో సంవత్సరం నిండిన చిన్నారి బర్త్ డే సందర్భంగా చిన్నారితో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ భారతరాణి లతో కలిసి కలెక్టర్ బాలల సదనం పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం ద్వారా భవిష్యత్తులో ఏదైనా అనారోగ్య



పరిస్థితులు వస్తే ఆసుపత్రిలో మంచి వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రభుత్వం 10 లక్షల వరకు వైద్యానికి చెల్లిస్తుందని, ఆరోగ్య శ్రీ కార్డు జీవితాంతం ఉపయోగపడుతుందని అన్నారు. బాల సదనంలో ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడికి సంబంధించి డాక్యుమెంట్, ఇతర రికార్డులు జాగ్రత్తగా లాకర్ లో భద్రపర్చాలని అన్నారు. బాల సదనం నుంచి వెళ్ళే సమయంలో పిల్లలకు వారి డాక్యుమెంట్లు పూర్తిగా ఒక ఫోల్డర్ లో పెట్టి అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలని, మనం భయపడితే కష్టం ఇంకా భయపెడు తుందని, ధైర్యంగా ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. చదువుతో మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు.

## చిన్నారిని ఆశ్వీరదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ



**నేలకొండపల్లి, ఆగస్టు 2 మహా :** మండల కేంద్రంలో పుట్టిన రోజు జరుపుకుంటున్న చిన్నారి ని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి ఆశ్వీరదించారు. స్థానిక పంక్షన్ హాలు లో జరిగిన ప్రకాష్రవు– లక్ష్మి నిఖిల దంపతుల చిన్నారి హన్విన్రామ్ మొదటి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్నారు. చిన్నారి ని అశ్వీరదించారు. అనంతరం మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, సోసైటీ చైర్మన్ లు కోటి సైదారెడ్డి, నాగుబండి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, షేక్ హుస్సేన్, శాఖమూరి సతీష్, కమదన ప్రవీణ్, కొండా కనకప్రసాద్, చెరువు నరసింహారావు, పెడెల్లి సిద్ధయ్య, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యమ్మ కుటుంబాన్ని పరామర్శించిన రాయల, దుర్గాప్రసాద్



**నేలకొండపల్లి, ఆగస్టు 2 మహా :** మండలం లోని కోనాయిగూడెం లో ఇటీవల మృతి చెందిన వడ్డె భాగ్యమ్మ కుటుంబాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లు పరామర్శించారు. శనివారం జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుమారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డె జగన్ ను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొమ్మినేని పుష్పావతి, కొచ్చేర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని విజయ్బాబు, పాకనాటి కన్నారెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, ఉండమోదుగుల శ్రీనివాసరావు, తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, తీగ రాములు తదితరులు పాల్గొన్నారు.



# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డ్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 02 (మహా):** వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలోరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు అవార్డు ప్రధానం చేశారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతులు, సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది.

## పోలీసు అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమీక్ష

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 02 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని సమావేశ మందిరంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, శనివారం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ, జైలులో ఉన్న ముద్దాయిల కేసులను దశలవారీగా , రోజువారిగా సాక్ష్యాలు ప్రవేశపెట్టి అంతిమ తీర్పులకు సహకరించాలని, వారెంట్లు ఉన్న పెండింగ్ కేసులు వెంట వెంటనే అమలు పరచాలని తెలిపారు. పాత పెండింగ్ కేసులలో సాక్ష్యాలను తీసుకొని రావాలని, నూతనంగా నమోదైన కేసులలో వెంటనే ఛార్జ్ షీట్స్ దాఖలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత, ,ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే. కిరణ్ కుమార్ , జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ ఏం. రాజేందర్ ,అదనపు సీనియర్ సివిల్ జడ్జి కర్నాటి కవిత, రెండవ అదనపు జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవి కుమార్, జిల్లా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజు పాల్గొన్నారు.



## టిడిపి తో టిఆర్ఎస్‌కు భయం పట్టుకుంది



**కారేపల్లి, మహా :** బనకచర్ల ప్రాజెక్టు పేరుతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని టీడీపీ నేత మండెపూడి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కారేపల్లిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్ము దోచుకతిన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం అధికారం చేజారటంతో ప్రజలను రెచ్చగొట్టెయత్నం చేస్తున్నారన్నారు. ప్రాంతీయ విద్వేషాలతో గద్దెనెక్కాలని చూస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ని చంద్రబాబు శిష్యుడని దెప్పిపొడుస్తున్న కేటీఆర్ తన తండ్రికి రాజకీయ బిక్షపెట్టింది చంద్రబాబు అని విషయం మరిచారన్నారు. కాళేశ్వరం,గొర్రెలు, లిక్కర్ స్కామ్ ల నుండి ప్రజల దృష్టిని మరల్చుటానికి బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు నష్టమంటూ ప్రాంతీయ విధ్వేషాలు రాజేయాలని చూస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై టీడీపీ కార్యకర్తలను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికలలో పోత్తుల విషయమై రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు, జాస్తి జనార్ధన్ రావు, అరెం రామయ్య, దారావత్ రాజు, చిర్రా భద్రయ్య, గంగరబోయిన శ్రీనివాస్, మండలనాయకులు చిన్ని శ్రీనివాస్, కొత్త తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలి



**కారేపల్లి, మహా :** ఇంటి పన్నులు వసూళ్లు డిసెంబర్ చివరినాటికి నూరు శాతం పూర్తి చేయాలని ఖమ్మం డివిజన్ పంచాయతీ అధికారు రాంబాబు ఆదేశించారు. శనివారం కారేపల్లి మండల పరిషత్ సమావేశమందిరంలో కారేపల్లి, కామేపల్లి మండలాల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో డీఎల్పీవో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రభలకుండా పారిశుధ్య పనులు నిరంతరం చేయించాలన్నారు. నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని బయటకు పంపించాలన్నారు.

## రైతును చట్టాలకు చుట్టాలుగా చేయడమే లక్ష్యం



**కామేపల్లి ఆగస్టు, 2-మహా:** తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టాలు ప్రతి రైతు కు అవగాహన కలిగి,ఆ చట్టాలను చుట్టాలుగా వినియోగించుకొని రైతులు భూమి పై పూర్తి హక్కు తో ధైర్యం గా బతకాలి అని, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి కోరారు. శనివారం లిగాల లో రైతు పంటల్లో,క్షేత్ర పరిశీలన అనంతరం,మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన సాగు న్యాయ యాత్ర సదస్సులో వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో రైతుల సాగుకు న్యాయ సేవలు అందాలని ఈ యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ప్రతి రైతుకు చట్టాల పై సంపూర్ణ అవగానకలిగి ఆ చట్టాలను వినియోగించుకొని రైతులు ఎదగాలని విజ్ఞప్తి చేశారు. స్వాధీనంలో భూమి చేతిలో పట్టాదారు పాస్ పుస్తకం భూభారతిలో పేరు ఉంటే రైతుకు పూర్తి భద్రత కలిగి ఉంటుందని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి ద్వారా రైతుల అన్ని సమస్యలు పరిష్కరించటం జరుగుతుందని రైతులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్, అగ్రికల్చర్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, పలువురు మాజీ ఎంపిటిసి సభ్యులు మాజీ సర్పంచ్ లు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అమెరికా సుంకాలను అందరం వ్యతిరేకిద్దాం



**కూసుమంచి, ఆగస్టు 2, మహా:** ఇటీవల కాలంలో అమెరికా దేశం 100 దేశాల మీద విధించిన సుంకాలకు వ్యతిరేకంగా ఆగస్టు 13న ఎస్కేయం ఆధ్వర్యంలో క్విట్ ఇండియా పిలుపు ఇస్తున్నట్లు అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకెఎంఎస్) తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం నాడు మండలంలోని పాలేరులో గల బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వి కోటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశాల మీద అమెరికా దేశం ముఖ్యంగా భారతదేశం మీద 25 శాతం సుంకం విధించిందని దీనివలన మన దేశం లక్షల కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతాం అన్నారు. ముఖ్యంగా నూతనవ్యవసాయ మార్కెట్ విధానం వలన తమ పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాకుండా కేంద్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో రద్దు చేసిన మూడు రకాల చట్టాలను వేరే రూపంలో తిరిగి ??అమలు చేస్తుందని ఇది అమలయితే రైతులకు చాలా నష్టం జరుగుతుందని తెలిపారు అందుకే ఆగస్టు 5 నుండి 13 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమెరికా దేశ అంతర్జాతీయ సు0ఖాలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలుపుకొని పోరాటం ఆగస్టు 13న జరిగే ట్విట్ ఇండియా డే ను జయప్రదం చేయాలని తెలిపారు

# భూ భారతిలో పేరుంటేనే భూమి భద్రం

- వ్యవసాయం వ్యాపారంగా మారింది
- రైతు చట్టాలపై అవగాహన ఉండాలి: రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్
- అనుభవదారు కాలం రావాలి - వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్





**కారేపల్లి, మహా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భూమికి భద్రత కల్పించటానికి రూపొందించిన భూ భారతిలో పేరుంటే భూమి హక్కు భద్రత ఉన్నట్లే అని తెలంగాణ భూ భారతి రూపకర్త, రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్‌కుమార్ అన్నారు. భూభారతి, రైతుహక్కులపై శనివారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సులో సునిల్‌కుమార్ మాట్లాడుతూ ధరణిలో లోపాల పుట్ట అని దానిని సవరించి రైతు భూమికి భద్రత, భరోసా కోసం తీసుకవచ్చిందే భూ భారతి అని అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 18లక్షల ఎకరాలు ధరణిలో ఎక్కలేదన్నారు. ఆ భూములకు హక్కు కల్పించటానికి భూ భారతిలో అవకాశం కల్పించటం జరిగిందన్నారు. దానికి భూ రెవిన్యూ సదస్సులలో 30 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటారని ఆశించామని, రైతులకు సరైన అవగాహన లేక పోవటంతో కేవలం 8.44 లక్షలు మంది మాత్రమే దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం జీవనవిధానం నుండి వ్యాపారం రూపారంతరం చెందిందని రాష్ట్రలో 10 లక్షల ఎకరాలలో కార్పొరేట్ సంస్థలతో ఒప్పంద వ్యవసాయం సాగుతుందన్నారు. ఈ ఒప్పంద వ్యవసాయంకు ఎలాంటి ఎంవోయు లేక పోవటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వ్యవసాయానాకి 174 న్యాయ చట్టాల సారంగా ఉందన్నారు. రైతు చట్టాలపై అవగాహనతో న్యాయ రక్షణ పొందవచ్చన్నారు. చట్టాలు వాడుకుంటేనే సాగు సాగుతుందాన్నరు. ధరణిలో అనుభవదారుని కాలం లేక పోవటంతో రైతులు తీవ్రనష్టపోయారని భూ భారతిలో ఆనుభవదారుని కాలం తీసుకరావాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కోరారు. ప్రాంతాల వారిగా చట్టాలు ఉన్నాయని వాటిని కాపాడుకుంటునే భూ భారతి పటిష్టంగా అమలు జరుగుతుందన్నారు. ఏజన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతరులు సోదరులుగా మసలుతున్నారన్నారు. ధరణిని తీసుకవచ్చిన కేసీఆర్ అనుభవదారు కాలంతొలగించి రైతు ఆత్మహత్యలు, భూతగాదాలకు కారకుడ్కెనారని విమర్శించారు. ఈసందర్భంగా రైతులు తమ సమస్యలను రైతు కమీషన్ సభ్యులకు వివరించారు. నిషేదిత జాబితాలో పడిన భూములు, వారసత్వ భూమి బదాలాయింపు, కాస్తుకాలం వంటి సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. ఈకార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, తహసీల్ధార్ అనంతుల రమేష్, ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఏవో బట్టు అశోక్‌కుమార్, నాయకులు తలారి చంద్రప్రకాష్, బానోత్ ధ్వాల్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాప్, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ భీముడు, అంగోత్ మత్రు, మంగ్యా, ఈర్య, రూప్లా తదితరులు పాల్గొన్నారు.

## ఇతరుల భూమిలో అక్రమంగా ప్రవేశించలేదు



**కారేపల్లి,మహా:** చట్టపరంగా పట్టా పాసుపుస్తకం కల్గి ఉన్న మా భూమినే మేము దున్నడం జరిగిందని,ఇతరుల భూమిలోకి మేము వెళ్లలేదని రైతు బర్మావత్ రాందాస్ కుటుంబీకులు శనివారం తెలిపారు.మండల పరిధిలోని గోవిందుతండా గ్రామానికి చెందిన రైతులు బర్మావత్ రాందాస్, బర్మావత్ సురేష్ ల మధ్య భూవివాదం కొనసాగుతున్న నేపథ్యంలో బర్మావత్ రాందాస్ విలేకరులతో మాట్లాడుతూ కుమారుడైన బర్మావత్ వేణు పేరుతో సర్వేనెంబర్ 84,85లో 1.30 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు.వారికి సంబంధించిన భూమిలో నుండి సుమారు 15 గుంటల భూమినే భద్రు కుటుంబమే ఆక్రమించుకొని పత్తి పంట వేసినట్లు ఆయన తెలిపారు.వివాదం లో ఉన్న భూమికి సంబంధించి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పాటు,కోర్టు ద్వారా స్టే కూడా తెచ్చుకున్నట్లు రాందాస్ తెలిపారు. అదేవిధంగా స్థానిక పెద్దమనుషులు పలుమార్లు చెప్పిన వినకుండా,మాకు పట్టా ద్వారా సంక్రమించిన 15 గుంటల భూమి లో భద్రు కుటుంబం సాగు చేస్తున్న పత్తి పంటను మాత్రమే దున్నడం జరిగిందని,ఇతరుల భూమిలోకి అక్రమంగా వెళ్లలే దన్నారు. శుక్రవారం కారేపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా తమ కుటుంబ సభ్యులపై గోవిందు తండాకు చెందిన కొంతమంది వ్యక్తులు దాడికి పాల్పడ్డారని, వివాదంతో సంబంధంలేని కుమారుడు బర్మావత్ రఘు పై పిర్యాదు చేశారని అన్నారు.దాడికి పాల్పడ్డ వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రాందాస్ కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు.

FOLLOW: @ANNTELUGU
3-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# దేశ ప్రజలకు మోడీ సమాధానం చెప్పాలి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 02 (మహా):** ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్ పాకిస్తాన్ యుద్ధ విరమణ విషయంలో పదేపదే యుద్ధం నేనే ఆపేనంటున్న ట్రంప్ వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు.




సిపిఎం జిల్లా వర్క్ షాప్ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్ పాకిస్తాన్ యుద్ధం నేనే ఆపేనని పదేపదే చెబుతున్నప్పటికీ అది అబద్ధమని రెండు దేశాల మధ్య సమస్యను మేమే పరిష్కరించుకుంటామని అమెరికా జోక్యం తగదని చెప్పడానికి ప్రధాని మోడీకి నోరు రావట్లేదని ఆయన విమర్శించారు. పార్లమెంటులో ప్రతిపక్షాలు కూడా ట్రంప్ జోక్యం ఉందా లేదా అనే ప్రశ్నకు మోడీ సమాధానం చెప్పకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. ఇటీవల భారత్ పై సునా?లు విధిస్తామని చెప్పినప్పటికీ అమెరికా విషయంలో నోరు మెదపడం లేదని మరోవైపు బ్రిటన్ కూడా వాణిజ్య ఒప్పందం పేరుతో సుంకాళి విధిస్తుంటే మాట్లాడడం లేదని ఆరోపించారు. భారత వ్యవసాయ రంగాన్ని అమెరికాకు అప్పచెప్పే చీకటి ఒప్పందానికి మోడీ ట్రంప్ తో స్నేహబంధం కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. మైనార్టీల మీద కక్ష సాధింపుకే బీహార్ లో ఓటర్ల రివిజన్ ప్రక్రియ ముందుకు తీసుకొచ్చారని కేవలం ఇది బీహార్ కు మాత్రమే పరిమితం కాదని అన్ని రాష్ట్రాల్లో జరిగే ప్రమాదం ఉందనీ అన్నారు. ఓటర్ల రివిజన్ ఉపయోగించి ముస్లింలను తగ్గించాలని చూసిందనీ విమర్శించారు. ఓటర్ల రివిజన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనను పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయి లబ్ధిదారులకు చేరట్లేదని తమ్మినేని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అందడం లేదనీ రాజకీయ పార్టీ నాయకులు చెప్పినవారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం సరైనది కాదనీ అన్నారు. అయోధ్యలో రాముడి కాదు భద్రాచలం రామాలయం అభివృద్ధి కూడా చూడాలనీ ఎద్దేవా చేశారు. భద్రాద్రి రాముడి పై వివక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పోలవరం నిర్మిస్తే భద్రాచలం మునగాక తప్పదనీ దీని రక్షించాల్సిన బాధ్యత ఉందనీ అన్నారు. పోలవరం ఇపుడున్న డిజైన్ ప్రకారం పూర్తి చేస్తే భద్రాది రాముని గుడి కూడా మునుగుతుందని దీనిపై బీజేపీ నాయకులు స్పందించాలని హితవు పలికారు. పై విషయాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు తమ ప్రభుత్వంతో మాట్లాడాలని రామచంద్రరావుకు సూచించారు. ఇవి వదిలేసి పిచ్చి ప్రేలాపనలు చేయడం వలన ఉపయోగం లేదని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు శంకుస్థాపనలు నాలుగు ప్రాజెక్టుల పేరుతో చేసినప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చుక్క నీరు రాకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు .సీతారామ ప్రాజెక్టు పనులకు అరవై కోట్ల నిధులు కేటాయించి కేనాల్ నిర్మించినప్పటికీ నీరు పారడం లేదనీ,పదమూడు వేల కోట్ల బడ్జెట్ను పందొమ్మిది వేల కోట్లకు పెంచి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందనీ బడ్జెట్ పెరుగుతుంది తప్ప పనుల్లో ఎలాంటి అభివృద్ధి లేదని ఆరోపించారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ సీనియర్ నాయకులు ఎలమంచిలి రవికుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ఎం జ్యోతి అన్నవరపు సత్యనారాయణ కారం పుల్లయ్య కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**టేకులపల్లి - మహా :** జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ స్పందన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని సందర్శించారు ఈ సందర్భంగా ల్యాబ్ లో చేస్తున్న రక్త పరీక్షల వివరాలను అడిగి తెలుసుకుని సంబంధించిన రికార్డులని పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్ రాజుకి తగిన సూచనలు సలహాలు ఇచ్చి జ్వరం లక్షణాలు ఉన్న వారికి డెంగ్యూ మలేరియా నిర్ధారణ కొరకు త్వరితగతిన ఫలితం తేలే ఆర్డిటి పరీక్షలు నిర్వహించి ఎలీసా పరీక్ష నిర్ధారణ కొరకు తెలంగాణ హబ్ పరీక్షా కేంద్రానికి రక్త నమోనాలను పంపించవలసిందిగా ఆదేశించారు క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఈ సీజన్ లో వచ్చే వ్యాధులపై బాగా దృష్టి పెట్టాలని అలాగే దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులపై మరియు దోమలు పుట్టకుండా పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి అవసరమైన రక్షణ చర్యలపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రై డే విధిగా నిర్వహించాలని జ్వర పీడితులను గుర్తించడానికి ప్రతి నెల 7వ తారీకు నుండి 17వ తారీకు వరకు గ్రామాలలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని గత సంవత్సరం డెంగ్యూ మలేరియా నమోదైన హై రిస్క్ గ్రామాలలో ప్రత్యేక సర్వే చేసి అనుమానితుల్ని గుర్తించి తగు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించాలని పారామెడికల్ సిబ్బందిని ఆదేశించారు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు మరియు పారిశుద్ధ్య సిబ్బంది సహకారం తీసుకొని గ్రామాలలో చెత్తాచెదారం నీటి నిల్వలు లేకుండా చేయడం వల్ల ఈ సీజనల్ వ్యాధుల్ని మనం సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని డాక్టర్ స్పందన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆరోగ్య విస్తరణాధికారి దేవా స్టాఫ్ నర్స్ జగదాంబ సూపర్వైజర్ నాగు బండి వెంకటేశ్వర్లు కౌసల్య సింగ్ ల్యాబ్ టెక్నీషియన్ రాజు ఫార్మసిస్ట్ కిరణ్ కుమారి తదితరులు పాల్గొన్నారు



# సింగరేణిలో మహిళల ఉద్యోగుల భద్రతకు చర్యలు తీసుకోవాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 2(మహా):** సింగరేణిలో మహిళా సాధికారతకు గౌరవప్రదమైన ప్రాధాన్యం ఇవ్వాలని మహిళా ఉద్యోగుల భద్రతకు తగిన చర్యలు తక్షణమే తీసుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ డిమాండ్ చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. కార్పొరేట్ ఏరియా పరిధిలో వర్క్‌షాప్ ఆవరణలో శనివారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ఫిట్ సెక్రటరీ రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్, వేజ్ బోర్డు సభ్యులు టీఎస్.పవన్ కుమార్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ స్టాండడైజేషన్ కమిటీ సభ్యులు బి.రామ్ సింగ్, యూనియన్ ఉపాధ్యక్షులు జీవి.కృష్ణారెడ్డి పాల్గొన్ని ప్రసంగించారు. సింగరేణిలో మహిళా సాధికారతను వాస్తవికంగా ప్రోత్సహించాలంటే మహిళా ఉద్యోగుల భద్రత సౌకర్యాలు గౌరవంతో కూడిన పని వాతావరణం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యాజమాన్యం తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులలో ఇతర శాఖలలో పని చేస్తున్న మహిళల కోసం ప్రత్యేకంగా బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరిశుభ్రమైన సురక్షితమైన మహిళా వాష్‌రూములు అన్ని బొగ్గు గనుల్లో డిపార్ట్మెంట్ల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సదుపాయం మహిళలు పనిచేసే ప్రతి విభాగంలో సులభంగా పొందగలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు.



# కొత్త.. కళ

- రూ.10 కోట్లతో బిటుమిన్ రహదారి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ
- వి.కె.డి.వి.ఎస్ కాలేజీ నుంచి రింగ్ రోడ్ వరకు రహదారి పునరుద్ధరణ
- రెండు వైపులా 8.75 మీటర్ల వెడల్పుతో విస్తరణ
- సెంట్రల్ లైటింగ్, డ్రైనేజ్, డివైడర్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడి



**అశ్వారావుపేట, ఆగస్టు 2, మహా:** నేటి అభివృద్ధి వెనుక నిన్నటి బాధల కథలు దాగుంటాయి. అశ్వారావుపేటలోని ఖమ్మం–దేవరపల్లి హైవే ఏడాదిగా గుంతలతో ప్రయాణాన్ని కష్టతరంగా మారుస్తూ వచ్చింది. ఎట్టకేలకు ఆ దారికి విముక్తి దొరకనున్నట్లు కనిపిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చొరవతో రూ.10 కోట్ల నిధులు మంజూరవగా, వి.కె.డి.వి.ఎస్ కాలేజీ నుంచి రింగ్ రోడ్ వరకు బిటుమిన్ రహదారి పునర్నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. రెండు వైపులా 8.75 మీటర్ల వెడల్పుతో ఆధునిక రహదారి విస్తరణతో పాటు, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజ్ వ్యవస్థ, డివైడర్ ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. పనులు ప్రారంభమయ్యాయి అన్న వార్త స్థానికుల్లో ఆనందం నింపుతున్నా అవి ఎప్పుడు పూర్తవుతాయన్నది మాత్రం వారి ప్రధాన సందేహం. గతంలోనూ ఎన్నో పనులు శంకుస్థాపన దశలోనే నిలిచిపోయాయి. మళ్లీ అదే పరిస్థితి తలెత్తకూడదన్న ఆందోళన కొందరిలో కనిపిస్తోంది. ఏడాది క్రితమే ఈ రహదారికి శంకుస్థాపన జరిగినప్పటికీ, పని పూర్తికాలేదు. తాజాగా మళ్లీ పూజలు చేసి పనులు మొదలుపెట్టారు. ప్రజలు ఈసారి అయినా పూర్తవుతుందేమోనన్న ఆశతో ఉన్నారు. గుంతలు, దుమ్ము, నీటి నిల్వలు వల్ల ఎన్ని ఇబ్బందులు పడుతున్నామో మాటల్లో చెప్పలేము. ఇకనైనా ఈ రహదారి త్వరగా పూర్తవ్వాలని, అలాగే ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న మిగిలిన రహదారులూ త్వరగా పూర్తిచేసి ఊరికి దుమ్ము, గోతులు, మురుగు వాసనల నుంచి విముక్తి కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.






## గిరిజనులకు సమాచార హక్కుపై అవగాహన కల్పించండి: ధోనీ నాయక్

**కారేపల్లి,మహా:** గిరిజనులకు సమాచార హక్కు అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాసరావును సింగరేణి మండల పిఎస్ఆర్ యూత్ అధ్యక్షుడు జర్పల ధోని నాయక్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో సమాచార హక్కు కమిషనర్ ను కలిసిన ధోని శాలవతో సన్మానించారు. ఈ సందర్భంగా ధోని నాయక్ కమిషనర్ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లినట్లు తెలిపారు.గిరిజనుల సమస్యల పరిష్కారానికి సమాచార హక్కు చట్టం ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతున్న తరుణంలో,క్షేత్రస్థాయిలో చట్టం పట్ల గిరిజన ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి సింగరేణి మండలంలోని ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు చట్టం పట్ల అవగాహనను పెంచాలని కోరినట్లు ఆయన తెలిపారు

## నేడు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మండలంలో పర్యటన



**ముదిగొండ ఆగస్టు 02 మహా:** మధిర శాసనసభ్యులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మండలంలోని పెద్దమండవ,వల్లభి,కమలాపురం గ్రామాలలో ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కమలాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న 10,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముకు భట్టి శంకుస్థాపన చేయనున్నారు. శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తో కలసి శనివారం కమలాపురం గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ గోదాము శంకుస్థాపనకు,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతున్నారన్నారు.శంకుస్థాపన అనంతరం బహిరంగ సభ ఉంటుందని రాయల తెలిపారు. గోదాము నిర్మాణం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన చెప్పారు.ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని,రైతు పక్షపాత ప్రభుత్వమని,ఆదివారం జరగబోయే గోదాము శంకుస్థాపనకు రైతులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలకొండస్వామి,నాయకులు బుల్లెట్ బాబు,పసుపులేటి దేవేంద్రం,బిచ్చాల బిక్షం, ఆయినాల నరసింహారావు,మట్టా రవీందర్ రెడ్డి, ఇలవల పుల్లారెడ్డి,వనం బాబు,పందిరి అంజయ్య, వట్టికూటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు స్పందించాలి

సంబంధించిన క్షేత్ర స్థాయి అధికారులు నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ ఈ విషయమై స్పందించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థి సంఘాల ఆందోళన

చీపురుగూడెం విద్యార్థులకు తక్షణమే న్యాయం జరగాలని , అవినీతికి పాల్పడిన అధికారులు ,పాఠశాల సిబ్బంది ,సప్లయర్ లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని అవసరమైతే బంద్ లకు కూడా వెనుకాడిది లేదని అధికారులు ను హెచ్చరించారు. పాఠశాల హెచ్.ఎం ను వివరణ కోరేందుకు ఫోన్ లైన్లో ప్రయత్నించగా సమాదానం ఇవ్వాలనో లేక మరే ఇతర కారణాల వల్లనో స్పందించలేదు.

# ఆకలి కేకలతో అలమటిస్తున్న గిరిపుత్రులు

**దమ్మపేట ,ఆగస్టు 2 మహా :** గిరిపుత్రులకు ఉచిత విద్యాసౌకర్యాల సంగతి దేవుడెరుగు. ముందు విద్యార్థుల ప్రాణాలే పోయే పరిస్థితి ఆశ్రమ పాఠశాలల్లో తరచుగా తారసపడుతున్న సంగతి తెలిసిందే. ఎందుకు అధికారులు ఇంతటి నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారు..? వేలల్లో నెలసరి జీతాలు మొదటి వారంలోనే డ్రా లు చేసుకుంటూ ..తమ కుటుంబం బాగుంటే చాలననుకుంటున్నారా....? లేక మనల్ని అడిగేదెవడులే అనే నిర్లక్ష్యమా...? ఎందుకు గిరిజన పాఠశాల లను తనిఖీలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అంశాలను ప్రభుత్వం సుమోటుగా స్వీకరించి అధికారుల తీరుపై విచాయణ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ విషయం ఎందుకు చెప్పాల్సిన సందర్బం వచ్చిందంటే..... దమ్మపేట మండల పరిదిలోని చీపురుగూడెం ఆశ్రమ గిరిజన బాలుర ఉన్నత పాఠశాల లో గత కొంతకాలంగా అవినీతి అక్రమాలు పెట్రేగి పోతున్నాయంటూ విద్యార్థులు వారి ఆవేదనను ఓ వీడియో ద్వారా సోషల్ మీడియాలో హల్చల్ చేశారు. శనివారం ఈ విషయం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఉన్నతాధికారులు స్పందన కరువైంది.

వివరాలను పరిశీలిస్తే :.....

చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో దాదాపుగా 400 మంది విద్యార్థులు ఉంటారు. వారికి ప్రభుత్వం చేత అందిచాల్సిన మెనూ క్రమం తప్పకుండా అందించాల్సిన సంబందిత పాఠశాల హెచ్.ఎం ,వార్డెన్ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో విద్యార్థులు ప్రతిరోజు అర్ధాకలితో పస్తులుంటున్నామంటూ కన్నీటి పర్యాంతమయ్యారు.

## ఉడకని భోజనం ,కుళ్ళిన కూరగాయలు

ఉడకని భోజనం తినలేక ,కుళ్ళిన కూరగాయల వంటలు వాసన చూడలేక చస్తూ బ్రతకాల్సి వస్తుందంటూ వీడియో ద్వారా తమ ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నెలలో రెండు మూడు రోజుల కంటే ఎక్కువగా భోజనం చేయలేక పోతున్నామంటూ రోదిస్తున్నారు.

## సంవత్సరాలు గా ఒక్కడే సప్లయర్

ప్రతి గిరిజన ఆశ్రమ హాస్టల్ కు ఏళ్ళ తరబడి ఒకేఒక్క సప్లయర్ ను ఎంపిక చేయడంతో ఆడిందే ఆట ,పాడిందే పాటగా అతగాడి ప్రవర్తన ఆశ్చర్యం కలిగించక మానదు. పైగా తక్కువ ధరలకే టెండర్లు వేయాల్సి వస్తుంది ,చాకిరి చేయలేక అవస్థలు పడుతున్నామంటూ నక్కజిత్తుల మాటలతో అందరిని బురిడి కొట్టించగల సత్తా అతనికే స్వంతం. అటువంటి దళారీ సప్లయర్ కు ఒక్క కూరగాయలు మాత్రమే కాదు సుమా...గ్యాస్ ,పాలు ,గ్రుడ్లు ,మాంసం ,ఇలా ప్రతీది ఒకే ఒక్క టెండర్ దారు అంటే..అధికారులు ఏ మేరకు అతనికి సహకరిస్తున్నరనే విషయం ఆలోచన చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## హాస్టల్ పరిసరాలలో శుభ్రత కరువు

అసలే వర్షాకాలం ,ఆపై ఇరుకు వసతులు. ఒక ప్రక్కన కడుపు నిండా తిండిలేక ,మరొాక ప్రక్కన దోమలతో ,చెడు పరిసరాలతో నిద్ర పట్టక విద్యార్థుల గోడు వర్ణణాతీతంగా మారింది. ప్రభుత్వం అందించే పలు సౌకర్యాలు మాటలకే పరిమితమయ్యాయా...? లేక కాకమ్మ కబుర్లేనా...? అంటూ తల్లిదండ్రులు రోదిస్తున్నారు.

బ్లీచింగ్ ,కాలువల పరిశుభ్రత ,డైనింగ్ హాల్ లో విపరీతమైన ఈగలు ,రాత్రి వేళలో దోమలు ఇలా ఒకటేమిటి... చెప్పుకుంటూ పోతే అన్నీ సమస్యల సుడిగుండాలే కనిపించక తప్పదంటున్నారు. ఎక్కడో సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన గిరిజన పుత్రులకు ప్రభుత్వం అందించే మెనూ ,సక్రమంగా అందుతుందా...?






లేదా..? పాఠశాల యాజమాన్యం సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా..? లేదా? అనే.సంబంధించిన అంశారను పర్యవేక్షించాల్సిన అధికారులు ఏమయ్యారంటూ... విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేధనతో ప్రశ్నిస్తున్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా జీతాలు లక్షల రూపాయలు తీసుకుంటూ ,విద్యార్థుల నోటికాడ కూడుకూడా లాక్కుని తింటున్నారే...సిగ్గుగా లేదా..? అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేధన చెందారు. ఒక్కపూట ఇంటి దగ్గర తన కుమారుడు పస్తులు ఉండరంటూ ,ఇక్కడ మాత్రం రోజుల తరబడి పస్తులుంటున్నారంటూ కన్నీళ్లు పెడుతున్న తీరు పలువురి కంట కన్నీరు పెట్టించాయి.

FOLLOW: @ANNTELUGU
3-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# నకిలీ కోచ్‌ల చేతిలో ఖమ్మం క్రికెట్



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో క్రీడా అభివృద్ధి పేరుతో నడుస్తున్న వ్యవస్థ గత ముప్పై ఏళ్లుగా ఊహించని చీకటి కోణాలను కలిగి ఉందనే విషయాన్ని తాజా సీబీఐ విచారణ వెలుగులోకి తెచ్చింది. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన అనుమానితుల విషయంలో ఒక ప్రముఖునికి సీబీఐ పిలుపు రావడం, అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు కొనసాగుతుండడం ఈ వ్యవస్థలోని లోపాలను సమగ్రంగా చూపుతున్నాయి. జిల్లా స్థాయిలో నైపుణ్యం ఉన్న ఆటగాళ్లు అవకాశాల నుంచి నెట్టివేయబడ్డారు. నకిలీ కోచ్‌లు, అనధికారిక క్యాంపులు, నిధుల దుర్వినియోగం వంటి అంశాలపై ప్రతీ విషయాన్ని రాబట్టేలా సిబిఐ సిద్ధమైంది.

## నకిలీ కోచ్‌లు- క్రీడను వ్యాపారంగా మలిచిన ముఠా

ఖమ్మం స్టేడియం ప్రాంగణంలో అర్హతలేని వ్యక్తులు క్రికెట్ శిక్షణా కోచులుగా కొనసాగుతుండటం, వారిలో కొంతమంది రాజకీయ నేతల మద్దతుతో అనధికారిక క్యాంపులు నిర్వహించడం దుఃఖకరం. పదేళ్లకు పైగా హెచ్‌సీఏ ఖమ్మం శాఖ ద్వారా వచ్చే లక్షలాది నిధులు ఎటుపోయాయో స్పష్టత లేకుండా పోయింది. అర్హతలేనివారే కోచ్‌లుగా కొనసాగుతుండటం, వారు "స్టేట్ మీట్స్" పేరు చెప్పి వేలల్లో డబ్బులు వసూలు చేయడం, అమాయక ఆటగాళ్ల ఆశలతో ఆడుకోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

## సీబీఐ దృష్టిలోకి వచ్చిన ఖమ్మం ప్రైవేటు వ్యక్తి

సీబీఐ ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఒక ప్రముఖ క్రీడా సంస్థపై కేసు నమోదు చేయడం, ఆ సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఖమ్మం జిల్లా ప్రముఖుడిని విచారణకు పిలవడం చర్చనీయాంశమైంది. ఈ కేసు అనధికారిక ఛాంపియన్‌షిప్‌లు, నకిలీ సర్టిఫికెట్లు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై ఆధారపడి ఉంది. మే నెలాఖరులో నమోదు చేసిన ఈ కేసులో ఐపీసీ 420, 120–బి సెక్షన్ల ప్రకారం నేరపూరిత కుట్రపై దర్యాప్తు జరుగుతోంది. చెన్నయ్‌కి వెళ్లిన ఖమ్మం ప్రముఖుడిని శనివారం విచారించినట్లు సమాచారం.

## అర్థరహిత నిధుల వినియోగం - శూన్య ఫలితాలు

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఖమ్మం శాఖ పేరుతో వచ్చే నిధులు ఎటు వెళ్లాయి? ఆర్థిక లెక్కలేమి కారణంగా అవినీతి ఆరోపణలు తీవ్రంగా మారుతున్నాయి. ప్రతీ సంవత్సరం 25 లక్షలకుపైగా రాష్ట్ర నిధులు ఖమ్మం జిల్లాకు వస్తున్నా, అభివృద్ధి మాత్రం కనబడటం లేదు. ఆటగాళ్ల శిక్షణపై ఖర్చువ్వాల్సిన నిధులు ఇతర ప్రయోజనాలకు మళ్లుతున్నట్లుగా మాజీ ఆటగాళ్లు ఆరోపిస్తున్నారు.

### రంజీ కలలు నాశనమైన నైపుణ్యం

"ముప్పై ఏళ్లలో ఒక్క ఆటగాడినైనా రంజీకి పంపలేని అకాడమీకి నైతిక హక్కు ఉందా?" అని మాజీ క్రికెటర్ నరాల నరేష్ ఆవేదన వ్యక్తం చేయడం ఈ వ్యవస్థలోని లోపాల పరాకాష్ఠ. సీనియర్ ఆటగాళ్లు, నైపుణ్యం ఉన్నవారికి అవకాశాలు ఇవ్వకుండా... లంచాల మీద ఆధారపడే విధానం వల్లే జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కుళ్ళిపోయింది. రాజకీయ అండతో నడిచే నకిలీ క్యాంపులు క్రీడను తలకిందులుగ చేశాయి.

### సవరణల దిశగా కదలికలు అవసరం

మూడు దశాబ్దాలుగా ఒకే కుటుంబం ఆధీనంలో నడుస్తున్న అకాడమీ వ్యవస్థకు పరిష్కారం కావాలంటే, ప్రభుత్వ స్థాయిలో దర్యాప్తు, ఆడిట్ అవసరం. మాజీ ఆటగాళ్లు, క్రీడాభిమానులు సమష్టిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ %-% నకిలీ కోచ్‌లు, అక్రమ క్యాంపులకు చరమగీతం పాడాలని డిమాండ్ చేస్తున్నారు. నిజాయితీ, అర్హతలు ఉన్న వ్యక్తులే క్రీడా అకాడమీలకు నాయకత్వం వహించాలన్నదే వారి ప్రధాన అభిప్రాయం. సీబీఐ దర్యాప్తుతో పాత పతాకాలను లేపి, కొత్త పుటలు ప్రారంభించే సమయం ఇది. ఖమ్మం జిల్లాలో నిజమైన క్రీడా శక్తి వికసించాలంటే, ప్రక్షాళన తప్పదు. నిధుల పారదర్శక వినియోగం, అర్హులైన కోచ్‌లు, రాజకీయ లాబీలకు చెక్ పెట్టే పాలనకే ఈ దర్యాప్తు మార్గదర్శకమవ్వాలి. క్రికెట్‌ను మనుగడ కోసం కాదు, గౌరవం కోసం పోరాడే ఆటగాళ్లకు తిరిగి నమ్మకం కలిగించాల్సిన సమయం ఇది. ఖమ్మం క్రీడా వ్యవస్థ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలి.

# మేము ఉపేక్షించేది లేదు

## రజకుల ఇళ్ల స్థలాలు భూకబ్జాదారులపై చర్యలు తీసుకోండి

## రజక సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో వినతిపత్రం



**మహా న్యూస్ ,కొత్తగూడెం:** గత కొన్ని ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తూ నిలువ నీడ కోసం ప్రభుత్వాలతో పోరాడి గెలుచుకున్న రజకుల ఇళ్ల స్థలాలలో కొంతమంది భూకబ్జాదారులు ఏదేచిగా ఆక్రమించుకుని రాజ్యమేలుతున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో రజక సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పోగుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పలువురు ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మండలం లోగల 137/1 రజకుల స్థలాలలో కొందరు ప్రైవేటువ్యక్తులను ప్రోత్సహిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 137/1 గత ప్రభుత్వం 1986లో రజకుల కోసం ఐదు ఎకరాల 20 కుంటల భూమి కేటాయించిందని అట్టి స్థలంలో కొందరు ఇల్లు నిర్మించుకుని అక్కడే నివసిస్తున్నామని అది ప్రభుత్వ భూమిని గతంలో మండల తహసిల్దారు అందులో ఇల్లు నిర్మించుకోవడానికి వీల్లేదని చెప్పి పంచాయతీ కార్యదర్శి విద్యుత్ శాఖ అధికారులు లేక ఇవ్వడం జరిగిందని అన్నారు దాంతో రజకులమంతా ఏకమై గౌరవ హైకోర్టును సంప్రదించగా అది రజకుల స్థలమేనని ఎవరు అందులోకి ప్రవేశం ఉండరాదని హైకోర్టు ద్వారా ఆర్డర్ తెచ్చుకున్నామని తెలిపారు సదరు హైకోర్టు ఆర్డర్ ప్రకారం ఇంటి పనులు చెల్లిస్తూ కరెంటు కోసం అనుమతి తెచ్చి కరెంటు కూడా సప్లై తీసుకున్నామని మీటర్ల ద్వారా అక్కడ నివాసం ఉంటున్న పలువురు రజకులకు ఇల్లు కేటాయించడం జరిగిందన్నారు. రజకులు పట్ల ఉన్నతాధికారులకు వివక్షత చూపుతున్నారని కొందరు ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహిస్తూ భూకబ్జాదారులకు వత్తాస పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చుంచుపల్లి సమీపంలోని మండల తాసిల్దార్ కొందరు ప్రైవేటు వ్యక్తులను ప్రోత్సహిస్తూ రజకులు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. రెవెన్యూ అధికారులతో పాటు పోలీస్ అధికారులు కూడా ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ రజకులను తీవ్ర ఇబ్బందికు గురి చేస్తున్నారని అలాంటి వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రజక సంఘం జేఏసీ నాయకులు బాపనపల్లి సత్యవతి నిమ్మటూరి మోహనరావు చిదిమల్ల రాజశేఖర్ ,కనతాల శ్రీను ,లావణ్య ,తదితరులు పాల్గొన్నారు.

